


## అన్ని వర్గాల సంక్షేమానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కృషి చేసింది




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 14 మే 2026 పేజీలు : 8



# కలవని చేతులు

.కాంగ్రెస్‌లో వలస నేతలకే వరాలు..!కష్టపడిన వారికే కరువు.

మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికపై తీవ్ర అసంతృప్తి

“ఏళ్ల తరబడి పార్టీని మోసిన వాళ్లను పక్కన పెట్టారా..?”

ఎన్నికల ముందు వచ్చిన వారికి పెద్దపీట వేయడంపై సీనియర్ల ఆవేదన



మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు మెల్లగా రగులుతున్నాయి. సంవత్సరాల తరబడి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు, కష్టకాలంలో కాంగ్రెస్‌ను కాపాడిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇతర పార్టీల నుంచి ఇటీవల వలస వచ్చిన వారికే కీలక పదవులు కట్టబెట్టడంపై సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలి



రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## ఈపీఎఫ్ కన్నా సీఎంపీఎఫ్ ఎంతో బెటర్

వాటిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయి

గోదావరిఖని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ అంబటి భరత్‌కుమార్



# నీట్ అక్రమాలపై యువజన కాంగ్రెస్ ఆగ్రహం

**నేరడిగొండ, మే 13 (ప్రజా జ్యోతి):**దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం నేరేడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రింబగళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును కేంద్రం అంధకారంలోకి నెట్టిందని ఆరోపించారు. జాతీయ పరీక్షల సంస్థ ( ఎన్ టి ఏ ) పారదర్శకతను కాపాడలేక పోయిందని, అక్రమార్కులకు కొమ్ముకాస్తూ విద్యార్థుల మానసిక క్షోభకు కారణమవుతోందని మండిపడ్డారు. గతంలోనూ పరీక్షల వైఫల్యాల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేస్తూ, వైద్య విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడుతోందని ధ్వజమెత్తారు.నీట్ అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి క్రిమినల్ కేసులు



నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తాం."బద్దం పోతారెడ్డి, బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ మోలానా, యువజన కాంగ్రెస్ నాయకులు బండి లింగన్న, క్రాంతి కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో తెలంగాణ మోడల్ పాఠశాల

**ఏటీసీ సెంటర్ల ఏర్పాటు, ప్రతి పంచాయతీకి అదనంగా 5 లక్షలు మంజూరి ఇప్పిస్తాం**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో వెడ్మ బొజ్జు పటేల్వెల్లడి**

**ఖానాపూర్ మే 13 (ప్రజాజ్యోతి)** ఖానాపూర్ మండల కేంద్రంగా తెలంగాణ మోడల్ స్కూల్ తో పాటు ఏటీసీ సెంటర్,పాలిటెక్నిక్ కళాశాల,ఏర్పాటు చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అదనంగా 5 లక్షల రూపాయల చొప్పున కలెక్టర్లతో మాట్లాడి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు బుధవారం ఖానాపూర్ మండలం జీవీర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా ప్రతినిధుల అవగాహన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ,రాష్ట్ర గీతం ఆలకించారు, విద్యార్థుల సంస్కృత కార్యక్రమాలను తిలకించారు ఈ సందర్భంగా,ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా విద్యా వ్యవస్త పైన సర్పంచులకు మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు అవగాహన కోసమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని,ప్రజా ప్రభుత్వం లో పాఠశాలల అబివృద్ధి కొరకు మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించమనిఅన్నారు ,రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమానమైన విద్య



అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు రానున్న విద్యా సంవత్సరంలో అదికంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చెరిపించేలా కృషి చేయాలన్నారు.ప్రభుత్వం విద్యార్థుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను గ్రామాల్లో వివరించాలి తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్, వెంకటేశ్వర్లుఎంపీడీఓ, రాథోడ్ రాదా ఎంఈవో సంధ్యారాణి ఎమ్మార్వో సుజాత రెడ్డి ఇతర అధికారులు నూతన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల చొరవతో సద్దుమణిగిన వివాదం

**లక్ష్మణ చాంద, మే 13 (ప్రజా జ్యోతి)** లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలోని ముదిరాజ్ కులస్తులకు గ్రామంలో 5 చెరువులు ఉన్నప్పటికీ కొన్ని దశాబ్దాలుగా పక్కనే ఉన్న గోదావరిలో చేపలు పడుతూ జీవనం కొన సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని చెరువుల్లో గూండ్ల కులస్తులతో పాటు తమకూ చేపలు పెంచుకునే అధికారం ఇవ్వాలని కోరుతూ గత కాలంలో హైకోర్టును ఆశ్రయించారు.కొన్ని సంవత్సరాల తర్వాత వారికి తీర్పు అనుకూలంగా రావడంతో బుధవారం రోజున గ్రామంలోని ఊర చెరువులో చేపలు పట్టే క్రమంలో చెరువు కట్ట పైన గ్రామస్తులకు ముదిరాజ్ కులస్తులకు వాదనలు జరిగి గొడవలు కావడంతో సోన్ ఎస్ఐ గోపి,



లక్ష్మణ చాంద ఏఎస్ఐ షకీల్ తో పాటు పోలీసులు వచ్చి గ్రామస్తుల కు నచ్చ చెప్పడంతో ఇరువురి మధ్య వివాదం సద్దుమణిగింది.

## ఖానాపూర్ జనాభా గనన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో బుధ వారం నిర్వహించిన జనాభా గణన కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొనగా ఆయనత కలిసి 11వ వార్డు కౌన్సిలర్,మాజీ మున్సిపల్ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షులు రాజురా సత్యం వార్డులో కలియతిరి గారు అధికారులు జనాభా గణనను నిర్వహిస్తున్న దాంట్లో ప్రజలు పారదర్శకంగా, సమర్థ వంతంగా సరైన వివరాలు అందించి ప్రభుత్వ కార్యక్రమానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా ఎంపిడిఓ రాథోడ్ రాధ ఎమునరేటర్లు తదితరులుపాల్గొన్నారు

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు

**-కాంగ్రెస్ యువనేత అలపాటి అచ్యుతానంద్ రెడ్డి**

**-క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ**



**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని పలు గ్రామాల యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే దిశగా కాంగ్రెస్ యువనేత అలపాటి అచ్యుతానంద్ రెడ్డి బుధవారం క్రీడాకారులకు టి షర్టులను పంపిణీ చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామీణ స్థాయిలో యువతకు ప్రోత్సాహం అందిస్తూ నిర్వహించబడుతున్న పోచ్చెర ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న టీమ్-11కు టీ-షర్ట్సను స్పాన్సర్ చేసి యువత అభినందనలు పొందుతున్నారు. ఇదివరకే నిర్వహించిన బోథ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు రూ.50 వేల విలువైన బహుమతులను అందించి క్రీడాకారులకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి, ఈసారి కూడా యువతకు ప్రోత్సాహం అందిస్తూ క్రీడా అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు.ఈ సందర్భంగా అలపాటి అచ్యుతానంద్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. యువత శక్తి సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పి పి ఎల్ నిర్వాహకులు మాట్లాడుతూ, యువత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి అని టోర్నమెంట్ విజయవంతానికి ఆయన అందించిన సహకారం ఎంతో దోహదపడిందని తెలిపారు. క్రీడల ద్వారా యువతను మంచి మార్గంలో నడిపించే ఇటువంటి నాయకత్వం సమాజానికి ఆదర్శమని కొనియాడారు.ఈ సందర్భంగా క్రీడాకారులు, యువకులు, నిర్వాహకులు స్థానిక ప్రజలు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

**డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్**

**గుడిహత్నూర్‌లో హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ ప్రారంభం**



**గుడిహత్నూర్ మే 13, (ప్రజా జ్యోతి) :** రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ అన్నా రు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుతాయనీ పేర్కొన్నారు. రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో గర్కంపేట, దామన్ గూడ సర్పంచ్ లు బాపురావు, ముకుందరావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దుబ్బాక నరేష్ , మండల కాంగ్రెస్ నాయ కులు కుమ్ర చిత్రుగన్, దమ్మటి సురేష్, ఎక్నాథ్ పటేల్ , దుర్వా సురేష్ గెడం బాబారావు రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు

**రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 13 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావార్ పూర్ టోల్ ప్లాజా, లోకేశ్వరం మండలం లోని పలు రైస్ మిల్లులను ఆయన స్వయంగా సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు చేరుకున్న లారీలను 24 గంట ల్లోపు తప్పనిసరిగా అన్‌లోడింగ్ పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు అనుమతించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హమాలీల కొరత ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల ని, ధాన్యం దిగుమతిలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే పీపీసీలు, రవాణా విభాగం, రైస్ మిల్లుల మధ్య సమన్వయం కొనసాగించాలని ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడింగ్ చేసి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సివిల్ సప్లై అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సూర్యారావ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్జపూర్ లో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**-పాల్గొన్న ఏలేటి అశ్విన్ రెడ్డి**



**నేరడిగొండ, మే 13, (ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని సూర్జపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆపద మొక్కులవాడని, భక్తుల కోరికలు తీరుస్తూ వారిలో ధైర్యాన్ని నింపే గొప్ప రామభక్తుడని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుకర్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్, సాగర్ రెడ్డి, మనోజ్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోళ్లలో ఆంక్షలొద్దు

**-జొన్న పంటను ఎకరానికి 20 క్వింటాలు కొనుగోలు చేయాలి**

**-బోథ్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు**



**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి)** జొన్నల ను ఆంక్షలు లేకుండా పండిన పూర్తి పంటను కొనుగోలు చేపట్టాలని బుధవారం బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోనీ మార్కెట్ యార్డ్ ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్నపై కాంగ్రెస్ సర్కారు పగపట్టినట్లు చేస్తున్నది అని అరుగాలం కష్టపడి పండించిన పంటలను నిబంధనల పేరుతో జొన్న పంట ఎకరాకు పది క్వింటాలు కొనడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లుగా పేర్కొన్నారు. ఎకరాకు 25 క్వింటాళ్లనుండి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. మిగత పంటలను ఎవరికి అమ్ముకోవాలి దయచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 20 క్వింటాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా కొనుగోలు చేయాలని బీ ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఎకరాకు 20 క్వింటాలు కొనుగోలు చేయని యెడల రైతులతో కలిసి ఎక్కడికక్కడ ధర్నాలు, రాస్తారోకోలతో కార్యక్రమలు చేపట్టనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, మండల కార్యదర్శి ఎలుక రాజు,రైతు నాయకులు మోహన్ రెడ్డి, సంతోష్, లింగారెడ్డి, రైతులు ఉన్నారు.

# జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**నేరడిగొండ, మే 13 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడో రోజు"కమ్యూనిటీ పార్టిసిపేషన్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రామ్" (సామాజిక భాగస్వామ్యం మరియు అవగాహన కార్యక్రమం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ షబానా తరన్నం మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలు మరియు సామాజిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిరంతరం విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే భవిష్యత్తులో అద్భుతమైన అవకాశాలను అంది పుచ్చుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు, విద్యార్థులకు వివిధ విద్యా మరియు సామాజిక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాముల్లో నిల్వ చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించా రు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు లేకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేక అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నె సత్తన్న కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 13 (ప్రజా జ్యోతి )** కడం మండలానికి చెందిన కన్నే సత్తన్న ఆయిల్ ఫామ్ ఆదర్శ రైతు కూతురు వివాహానికి బుధవారం ఖానాపూర్ లోని సీఎం రావు గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ రాజురాసత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిల్ శంకర్ గౌరె గంగాధర్ జమాల్ కురిసి సతీష్ రెడ్డి ఖానాపూర్ మండల సర్పంచ్ల ఫోరం కార్యదర్శి పోలంపల్లి సచిన్ కుమార్ , ఖానాపూర్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**నేరడిగొండ, మే 13 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన లబ్ధిదారుడు శేఖర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి సామూహిక గృహ ప్రవేశాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన మావల పోలీసులు

**సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి అరెస్ట్ ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**హత్యకు ఉపయోగించిన రాయి, కొడవలి, రక్తపు ఆనవాళ్లు స్వాధీనం**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డీ ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గత 11 న రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో బర్కుంటి శివన్న (52) పద్మ నాయక గార్డెన్ రోడ్ సమీపంలో తలకు, ముక్కుకు తీవ్రగా యాలతో మృతిచెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, మృతుడితో చివరి సారిగా కలిసి కనిపించిన నల్లావార్ పోశెట్టి (55), శాంతి నగర్, ఆదిలాబాద్ నివాసిని అనుమానితుడిగా గుర్తించారు. మావల సీఐ కర్ర స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో విచారణ చేపట్టాయి. సమీప ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా రాత్రి 8:57 గంటలకు మృతుడు, నిందితుడు కలిసి వెళ్తున్న దృశ్యాలు, అనంతరం 9:02 గంటలకు నిందితుడు ఒక్కడే తిరిగి వస్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఘటనా స్థలం నుండి హ త్యకు ఉపయోగించిన రక్తపు మరకలతో ఉన్న రాయి, కొడవలి, రక్తపు ఆనవాళ్లు ఉన్న మట్టిని స్వాధీనం చేసుకున్నారు. మే 12 న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచా రించగా, అతడు నేరాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి రక్తపు మరకలతో ఉన్న చొక్కా,



తువ్వాలు స్వాధీనం చేసుకుని రసాయన పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని తెలిపారు. విచారణలో మృతుడు, నిందితుడు ఇద్దరూ స్క్రాప్ సేకరణ పనులు చేస్తూ తరచూ డబ్బుల పంప కం, బీడీల దొంగతనం విషయాల్లో గొడవ పడేవారని తెలిసింది. స్క్రాప్ వ్యాపారాన్ని ఒంటరిగా నిర్వహించాలనే ఉద్దేశంతో పాత కక్ష పెంచుకున్న నిందితుడు, మద్యం మత్తులో ఉన్న శివన్నపై రాయితో దాడి చేసి హత్య చేసినట్లు పో లీసులు తెలిపారు. నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్) సెక్షన్ 103 (1) కింద కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, మావల సీఐ కర్రస్వామి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువక్రీడాకారులకు ప్రోత్సాహం

**బోథ్, మే 13 (ప్రజా జ్యోతి)** మండలంలోని పొచ్చెర గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పొచ్చెర స్టార్ టీంకు గ్రామానికి చెందిన పన్నాల శమిందర్ రెడ్డి రన్నరప్ టీంకు సెకండ్ బహుమతిగా పదివేల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు ప్రయాణించకుండా ఆటల పట్ల దృష్టి సారించేలా యువత కు తన వంతుగా ఆర్థికంగా ప్రోత్సాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల వల్ల మనోవికాసం తో పాటు శారీరక దృఢత్వం పెంపొందడమే కాకుండా అనవసర విషయాలకు దూరంగా ఉండొచ్చని, ఇటువంటి వేసవి క్రీడా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.



## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు 16 వరకు గడువు




**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాలలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖా స్తుల గడువును ఈ నెల 16 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ పురుషోత్తం తెలిపారు. కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీఏ వి భాగా ల్లో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు కళాశాలకు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు మూడు సంవత్సరాల పాటు ఉచిత విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, భోజనం, హాస్టల్ వసతి కల్పించనున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ కార్పొరేట్ టీచర్ల పై అ డ్మిషన్ టార్గెట్ల వేధింపులు త క్షణమే ఆపాలి

**ఏ ఐ వై ఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి)** ప్రైవేట్ కార్పొరేట్ టీచర్లపై అ డ్మిషన్ల టార్గెట్లు విధిస్తూ వారిని వేధింపులకు గురి చేస్తున్నా రని తక్షణమే టార్గెట్ వేధింపు లు నిలిపివేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేస్రం భాస్కర్ విలేకరులతో మాట్లాడుతు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసం స్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులను బోధనకు బదులుగా అడ్మిషన్లు తెచ్చే పనిలో నెట్ట దం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అన్నారు. ఇటీ వల వెలుగులోకి వచ్చిన సం ఘటనల ప్రకారం, ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ టార్గెట్లు విధిం చి, అవి పూర్తి చేయకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామ ని, జీతాలు తగ్గిస్తామని యా జమాన్యాలు బెదిరి స్తున్నా యని అన్నారు. ఉపాధ్యా యుల ప్రధాన బాధ్యత విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అం దించడం కానీవారిపై ఇలాంటి వాణిజ్య ఒత్తిళ్లు తెచ్చి, బోధ నేతర పనులపై దృష్టి మళ్లిం చడం విద్యా వ్యవస్థను దెబ్బ తీస్తోందని వాపోయారు. ఈ విధమైన ఒత్తిళ్లు ఉపాధ్యా యుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించ డమే కాకుండా, వారి వృత్తి గౌరవాన్ని కూడా దెబ్బతీస్తున్నా యని పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం టీచర్లను మార్కెటింగ్ ప్రతినిధులుగా ఉపయోగించడం పూర్తిగా అనైతికం అని, విద్యాసంస్థలు లాభా పేక్షతో కాకుండా, విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యా యులపై ఇలాంటి ఒత్తిళ్లు కొనసాగితే, విద్యా నాణ్యత మరింత దిగజారే ప్రమాదం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో, ప్రైవేట్ విద్యా సంస్థల యాజ మాన్యాలు వెంటనే ఈ వేధింపులను నిలిపివేయాలని, ప్ర భుత్వం, జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారులు ఈ విషయా న్ని అత్యంత వేగంగా స్పందించి, ప్రైవేట్ టీచర్ల హక్కులను కాపాడే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై అన్యాయమైన టార్గెట్లను నిషేధిస్తూ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, కనీస వేతన పిఎఫ్ వంటి హా మీ, సముచిత పని పరిస్థితు లు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల గౌర వాన్ని కాపాడటం, వారికి అనుకూల వాతావరణం కల్పించడం ద్వారానే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని అన్నారు.

# మందమర్రిలో కలవని చేతులు

.కాంగ్రెస్‌లో వలస నేతలకే వరాలు..!కష్టపడిన వారికే కరువు.
మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికపై తీవ్ర అసంతృప్తి
"ఏళ్ల తరబడి పార్టీని మోసిన వాళ్లను పక్కన పెట్టారా..?"
ఎన్నికల ముందు వచ్చిన వారికి పెద్దపీట వేయడంపై సీనియర్ల ఆవేదన



మంచిర్యాల ప్రతినిధి మే 13 ప్రజా జ్యోతి మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు మెల్లగా రగులుతున్నాయి. సంవత్సరాల తరబడి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు, కష్టకాలంలో కాంగ్రెస్‌ను కాపాడిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇతర పార్టీల నుంచి ఇటీవల వలస వచ్చిన వారికే కీలక పదవులు కట్టబెట్టడంపై సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపిక అలాగే మండల అధ్యక్షుడు తో పాటు శ్రమశక్తి అవార్డుల ఎంపిక వ్యవహారం ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అధికారంలో లేని రోజుల్లో కూడా కాంగ్రెస్‌ను వీడకుండా కష్టపడ్డ వారికి కాకుండా ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారికి పట్టణ అధ్యక్ష పదవి ఇవ్వడాన్ని పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు."20 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసిన వాళ్లకు గుర్తింపు లేదా..? కష్టకాలంలో జెండా మోసిన వాళ్లు ఇప్పుడు అనాథలా మారాలా..?" అంటూ పలువురు సీనియర్ కార్యకర్తలు మండిపడుతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీకి వచ్చి పదవులు దక్కించుకుంటే నిజమైన కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇటీవల తీసుకుంటున్న నిర్ణయాల్లో స్థానిక నాయకత్వ అభిప్రాయాలకు విలువ లేకుండా పోయిందని, నేలస్థాయి కార్యకర్తల కంటే ఆర్థికంగా బలమైనవారికి లేదా రాజకీయంగా ప్రభావం ఉన్న వలస నాయకులకే ప్రాధాన్యం పెరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన పలువురు కార్యకర్తలు తీవ్ర నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు, "కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో కాపాడింది కార్యకర్తలే... కానీ ఇప్పుడు పదవుల పంపకాల్లో వారినే విస్మరిస్తున్నారు" అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో పార్టీకి నష్టం తప్పదని హెచ్చరిస్తున్నారు.పార్టీలో సీనియార్టీ, అంకితభావం, కష్టానికి విలువ ఇవ్వకుండా వలసవాద రాజకీయాలకు పెద్దపీట వేస్తే నిజమైన కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత అసంతృప్తి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం మందమర్రి కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులు స్థానికంగా రాజకీయ చర్చకు దారి దారితీస్తున్నాయి

# ఈపీఎఫ్ కన్నా సీఎంపీఎఫ్ ఎంతో బెటర్

వాటిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయి
గోదావరిఖని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ అంబటి భరత్‌కుమార్
సీఎంపీఎఫ్ అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి రావడం భపరిణామము
శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):ఈపీఎఫ్ కన్నా సీఎంపీఎఫ్ ఎంతో బెటర్ అని, సింగరేణి ఉద్యోగులు పీఎఫ్ డబ్బులను చిన్న చిన్న అవసరాల కోసం విత్‌డ్రా చేసి దుర్వినియోగం చేసుకోకుండా భద్రపరచుకుంటే భవిష్యత్తులో వారికి లేదా వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగపడుతుందని గోదావరిఖని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ అంబటి భరత్‌కుమార్ సూచించారు. సింగరేణి అధికారులు, సీఎంపీఎఫ్ అధికారులు సంయుక్తంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రయాస్ కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంబటి భరత్‌కుమార్‌కు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మునిగంటి శ్రీనివాస్, అంబటి భరత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పీఎఫ్, పెన్షన్ సెటిల్‌మెంట్‌ల కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన 'సీ-కేర్స్'లో పెండింగ్‌లను జీరో పెండింగ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రయాస్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు భరత్‌కుమార్ తెలిపారు. తాను గతంలో మైనింగ్ ఇంజనీర్‌గా అండర్‌గ్రౌండ్‌లో విధులు నిర్వహించినందున ఉద్యోగుల సమస్యలు తనకు క్షేత్రస్థాయిలో తెలుసునని చెప్పారు. వీలైనంత త్వరగా ఉద్యోగులు, పెన్షనర్ల పీఎఫ్, పెన్షన్ సెటిల్‌మెంట్‌లను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారం ఎంతో క్లిష్టంగా ఉండేదని, అధికారులను సంప్రదించడం కూడా కష్టసాధ్యంగా ఉండేదన్నారు. ఇప్పుడు సీఎంపీఎఫ్ అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి రావడం భపరిణామమన్నారు. మైనింగ్ రంగం నుంచి వచ్చిన భరత్‌కుమార్‌కు ఉద్యోగుల సమస్యలపై అవగాహన ఉండటంతో పీఎఫ్, పెన్షన్ సెటిల్‌మెంట్ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఏరియా పరిధిలో ఉన్న పెండింగ్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సంక్షేమ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ (2) గోవర్ధన్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, డీజీఎం(పర్సనల్) అనిల్‌కుమార్, సీనియర్ పీఓ సురేందర్, జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, జీఎం కార్యాలయం గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి సందీప్, శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

వాంకిడిలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



ఆసిఫాబాద్ మే 13 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కార్యక్రమం 5వ రోజు కొనసాగింది. మండల అధ్యక్షుడు గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్, వెల్గి గ్రామాల్లో నాయకులు పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లక్ష్మీపూర్ వాసులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, నిజాం కాలం నుంచి ఇక్కడ ఉంటున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ వచ్చాకే అభివృద్ధి కనిపిస్తోందని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.నారాయణ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి న్యాయం చేయాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ పేదల పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్, నాయకులు సెల్వటార్ పేంటు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారమే తెల్ల జొన్నలు మార్కెట్ కు తీసుకు రావాలి

రైతులకు భరోసా ఇచ్చి ఆందో ళన విరమింప చేసిన మార్కె ట్ కమిటీ చైర్మన్ భోరంచు శ్రీ కాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి) షెడ్యూల్ ప్రకారం కాకుండా రైతులు తెల్లజొన్నలు మార్కెట్ యార్డుకు తీసుకురావడం తో బుధవారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. కొనుగోలు చేపట్ట రేమో అన్న ఆందోళనతో పలు వురు రైతులు ముందుగానే త మ ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. అయి తే అధికారులు షెడ్యూల్ ప్రకా రమే కొనుగోలు నిర్వ హిస్తామ ని స్పష్టం చేయడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఈ విష యాన్ని తెలుసుకున్న ఆదిలా బాద్ వ్యవసాయ మార్కెట్‌క మిటీ చైర్మన్ భోరంచు శ్రీకాంత్ రెడ్డి వెంటనే మార్కెట్ యార్డు కు చేరుకుని రైతులతో మాట్లాడారు. ప్రతి రైతు పండించిన పంటను ప్రభుత్వం కచ్చితంగా కొనుగోలు చేస్తుందని భరో సా ఇచ్చారు. తాను కూడా రైతు బిడ్డనేనని, రైతుల కష్టాలు తమకు బాగా తెలుసని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతు కుటుంబాల నుంచే వచ్చిన నాయకులని, అందుకే రైతులకు ఎలాంటి ఇబ్బంది లు తలెత్తకుండా ప్రభుత్వం ప్ర త్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బుధవారం మా ర్కెట్ యార్డుకు వచ్చిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తా మని, ఇకపై మాత్రం రైతులు తప్పనిసరిగా షెడ్యూల్ ప్రకారమే ధాన్యం తీసుకురావాలని సూచించారు. షెడ్యూల్ ను పాటిస్తే ఒక్కరోజు లోనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, రైతు నా యకులు తదితరులు ఉన్నారు.

## బంకట్ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**నేరడిగొండ మే 13(ప్రజాజ్యోతి):** మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన బంకట్ సింగ్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. బంకట్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ కిషోర్ నానక్ సింగ్, నాయకులు దేవేందర్ రెడ్డి, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జొన్న రైతులు ఆందోళన చెందవద్దు

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి)** రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో జొన్నలు, మక్కజొన్నల కొను గోలు ప్రక్రియను, గోదా ములలో నిల్వల ప్రక్రియను ఆయన స్వ యంగా పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్‌కు సుమారు 200 బండ్లు వచ్చాయని, రైతుల అభ్యర్థన మేరకు వాటిని లో పలికి అనుమతించాలని ఆదే శించారు. ప్రభుత్వం నిర్దేశించి న షెడ్యూల్ ప్రకారం ప్రతి రైతు పండించిన జొన్నలను 100 శాతం కొనుగోలు చేస్తామని, గతంలో ఇతర పంటల విష యంలో జరిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని భరోసా ఇచ్చారు. రై తుల సౌకర్యార్థం ఈ ఏడాది కొనుగోలు కేంద్రాలను 13 నుం డి 22కు పెంచామ ని, తగినన్ని గోదాములను సిద్ధం చేశామని వివరించారు. రైతులు తమ పంటను తీసుకువచ్చే ముందు ఏఈఓ లేదా ఎంఏఓ వద్ద టోకెన్ తీసుకోవాలని, ఆటోకెన్‌లో ఉన్న తేదీ ప్రకారమే మార్కెట్ కు రావాలని సూచించారు. దీనివల్ల కాంటా, అన్ లోడింగ్ ప్రక్రి య సజావుగా సాగుతుందని తెలిపారు. అన్ లోడింగ్ వేగవంతం చేసేందుకు హమాలీ ఛార్జీలను 650 నుండి 850 రూపాయలకు పెంచినట్లు, అలాగే గన్నీ బ్యా గుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఒకవేళ రైతులు తమ సొంత గన్నీ బ్యాగులను ఉపయోగిస్తే, ప్రభుత్వం నిర్ణయించిన ఒక్కో సంచికి రూ.23.22/- చొప్పున నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియను పర్యవే క్షించేందుకు ప్రతి కేంద్రానికి సీనియర్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈత నిఖీలో అదనపు కలెక్టర్ చిత్రు, మార్కెటింగ్ అధికారి గజానంద్, మార్కెఫెడ్ డిఏం మహేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పా ల్గొన్నారు.

# లాడ్జిల నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలి

### అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలి

### లాడ్జి లలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దు

### ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి లాడ్జిల నిర్వాహకులు, యజమా నులచే సమావేశం

**ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి)** లాడ్జిల నిర్వాహకులు ఎల్లవేళ లా అప్రమత్తంగా వ్యవ హరిం చాలని, అనుమానాస్పద వ్య క్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు చేర వేయాలని, లాడ్జిలలో చట్ట వ్యతిరేక కార్య కలాపాలు కు అవకాశం ఏమా త్రం ఇవ్వద్దని ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి స్పష్టంచే శారు.ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మే రకు పట్టణంలోని లాడ్జిల యజమానులు, నిర్వాహకులతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ లాడ్జిలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు తప్పని సరిగా సరి చూసుకొని, నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి వ చ్చే వారికి గది ఇచ్చే ముందు వారు వచ్చిన ఉద్దేశ్యాన్ని తెలుసుకోవాలని తెలిపారు. గంజాయి విక్రయాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ని ర్వహించే వ్యక్తులు, పాత మొ బైల్ ఫోన్లు సేక రించే నేరస్తుల కు లాడ్జి లలో గదులు ఇవ్వవద్దని హెచ్చరించారు. ప్రతి నిర్వాహకుడు సామాజిక బాధ్య తతో వ్యవహరించి, లాడ్జిల లో ఎలాంటి నేర కార్యకలా పాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లాడ్జిలలో బస చేసిన వారి వివరాలను ప్రతివారం సంబంధిత పోలీస్ స్టేషన్లకు అందజేయాలని తెలిపారు. అదేవిధంగా లాడ్జిలకు వచ్చే



వారి ఫోటో గుర్తింపు పత్రాలను తీసుకొని భద్ర పరచుకోవడం ఉత్త మమని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా అనుమానా స్పద సంఘటనలు ఎదురైనా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించా లని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరు గుతున్నట్టు సమాచారం అందిన ఎడల వెంటనే ఆలాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఆలాడ్జిల యజమానులపై,ని ర్వాహకుల పై కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ సీఐలు బి సు నీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ఎస్సైలు సంజయ్, రాజశేఖర్ రెడ్డి, లాడ్జిలయజ మానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కృషి చేసింది

## మాజీ మంత్రి జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, మే 13 (ప్రజా జ్యోతి)** కెసిఆర్ నాయకత్వం లోని బి ఆర్ఎస్ ప్రభుత్వం గతంలో పేద ప్రజల అభ్యున్నతికి సం క్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి పని చేసిందని మాజీ మంత్రి జోగు రామన్న స్పష్టం చేశారు.గత ప్రభుత్వం చేపట్టి న ఇళ్ల నిర్మాణాలతో పాటు పేద ప్రజల సంక్షేమాన్ని గుర్తించ లేక పోవడం స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు కనిపించక పోవడం హాస్యాస్పదమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు సమాన సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు.బుధవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలువురు




బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మాల సంక్షే మ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు కొప్పుల దేవన్న (రిటై ర్డ్ స్కూల్ అసిస్టెంట్) ఆధ్వ ర్యంలో పలువురు నాయకు లు కారం కార్తీక్ (మాల సంక్షే మ సంఘం జైనథ్ అధ్యక్షు డు), గెడం నాగేష్, కలగొట్టు అనిల్, కొప్పుల ఆదినారాయ ణ, కుమ్ర నాగేష్ తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం వారికి అభినందనలు తెలి యజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పెన్షన్లతో పాటు దళిత బంధు, దళిత బస్తి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ కార్యక్రమాలను చేప ట్టడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ లో 1400 ఇళ్లతో పాటు జైనథ్ 131, గిమ్మలో 30 గూడాలో 25, బేల మనియా ర్పూర్ 150, గూడా రాంపూర్ లో 100,ఈ నిర్మాణాలు స్థాని క ఎమ్మెల్యే పాలయ శంకర్ కంటికి కనిపించకపోవడం హ స్యాస్పదం అన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కో సం నిరంతరం పనిచేస్తోందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రం గాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. ప్రజల విశ్వాసం తో నే వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా పార్టీ లో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీ లో చేరిన ప్రతి ఒక్క రికీ సముచిత గౌరవం, ప్రాధా న్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్టు ప్రహ్లాద్, ఎంఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాశం రాఘవేంద్ర,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు లింగా రెడ్డి, వెంకట్ రెడ్డి, గణేష్ యాదవ్, నూకల చిన్న లక్ష్మన్న, దాని పెల్లి సత్యనారాయణ, బండి గణేష్, గొడుగుల అ డెల్లు, పిడుగు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరత్ ను వెంటనే అరెస్టు చేయాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి)** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగిరథ్ ను పోలీసులు అరెస్టు చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని మాజీ మంత్రి జోగురామన్న ప్రశ్నించారు. తక్షణమే బండి భగీర త్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పాల్గొన్నారు. బాధితురాలి పక్షాన ప్రభుత్వం నిలబడకపోవడం వెనక మతలాబు ఏంటని ప్రశ్నించిన ఆయన దీన్ని బట్టి బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనన్న విషయం బయట పడిందని అన్నారు. తప్పు ఎవరు చేసినా శిక్ష ప డాల్సిందేనని చెబుతున్న బండి సంజయ్ తన కుమారుడు ఎందుకు పరారీలో ఉన్నాడో చెప్పడం లేదన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం నిందితుడిని అదుపు లోకి తీసుకుని విచారణ ముమ్మరం చేయాలని, మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపెక్షించ వద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ లు మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, అశోక్ స్వామి, క లీమ్, దయానంద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ ఎంట్రెన్స్ టెస్ట్

**జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. డినీల్ కుమార్**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):** తెలంగాణ వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన పాలిసెట్-2026 ప్రవేశ పరీక్ష మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. డినీల్ కుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 2 వేల 364 మంది విద్యార్థులకు గాను 2 వేల 206 మంది పరీక్షకు హాజరుకాగా, 159 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బెల్లంపల్లి ప్రత్యేక పరిశీలకులు, బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ రాందాసు, ఏసీపీ ప్రకాష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పరీక్ష నిర్వహణ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, ఆర్టీసీ, విద్యా, ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.పరీక్ష నిర్వహణకు విస్తృత ప్రచారం కల్పించిన పత్రికలు, పాత్రికేయులకు కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**తాంసి, మే 13, (ప్రజా జ్యోతి)** జొన్నల కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.బుధవారం తాంసి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్నిఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జొన్నలు కొనుగోలు చేసిన తరలింపుకు లారీలు లేకపోవడంతో ఆలస్యమ వుతుందని అధికారులు కలెక్ట ర్ కు తెలియజేయగా, ట్రాన్స్ పోర్ట్ అధికారులతో మాట్లాడి మార్కెట్ నుంచి 24 గంటల్లో కొనుగోలు చేసిన జొన్నలను గోదాంలకు తరలించాలని ఆ దేశించారు. అనంతరం రైతుల తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక రానికి 15 కింటాళ్లు కొనుగోలు చేయాలని, కోరాగా,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలియజేశారు. రైతులు గ్రా మాలవారీగా మాత్రమే షెడ్యూల్ ప్రకారం పంట కొను గోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జొన్న పంట దిగుబడి ఎక్కువ రావడంతో జిల్లా వ్యాప్తంగా గత ఏడాది కంటే ఎక్కు వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన పంటను తరలించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో పిన్ పాయింట్ అధికారిని నియమించినట్లు తెలిపారు. రైతులు పండించిన జొన్న పంటను పూర్తిగా ప్రభుత్వ మే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ చిత్రు, మార్క్ ఫెడ్ డీఎం మహేశ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, ఏడిఏ శ్రీనివాస్, ఎం బీఏ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మి, ఏవో రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఆగిన ఘాట్ రోడ్డు పనులకు మోక్షం

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి చొరవతో పునఃప్రారంభం**



**ఆసిఫాబాద్ మే 12 ప్రజా జ్యోతి** రెండేళ్లుగా నిలిచిపోయిన ఆసిఫాబాద్-ఉట్నూరు ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు ఎమ్మెల్యే కోవ లక్ష్మి చొరవతో తిరిగి ప్రారంభమయ్యాయి.కెరమెరి ఘాట్ నుండి టింకపల్లి వరకు రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడి, కాంట్రాక్టర్ ముంతాజ్‌కు పెండింగ్ బిల్లులపై భరోసా ఇచ్చారు. మే 13న పవర్‌గూడ నుండి టింక పల్లి వరకు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమయ్యాయి. వేలాది వాహనాలు తిరిగే ఈ రహదారి మరమ్మతులతో సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామకృష్ణాపూర్, మే 13(ప్రజా జ్యోతి):**రామకృష్ణపూర్ శివాజీ నగర్‌కు చెందిన పెనుమల్ల ఘట్టయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి రామకృష్ణపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 8,700 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సంఘం అధ్యక్షుడు వనం సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం ఇవ్వడంతో సభ్యులు స్పందించి సహాయం చేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని సంఘం సభ్యులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సాంబారు వెంకట స్వామి, వేముల వెంకన్న, కొండ కుమార్, ఒడ్నాల శ్రీనివాస్, కాసర్ల ప్రకాష్, చిందం మల్లేష్, పిస్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నీట్ లీక్.. కేంద్రం వైఫల్యమే

**సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలి: డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క**



**ఆసిఫాబాద్ మే 12 ప్రజా జ్యోతి** నీట్-యూజీ 2026 పరీక్షలో వెలుగుచూస్తున్న పేపర్ లీక్, అవినీతి ఆరోపణలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విమర్శించారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఒక దేశం-ఒక పరీక్ష' అని చెప్పుకున్న బీజేపీ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడటంలో విఫలమైందని మండిపడ్డారు. పరీక్ష సమయంలో చెవిపోగులు, జుట్టు క్లిప్పుల వరకు తనిఖీలు చేసే అధికారులు ప్రశ్నపత్రాలనే కాపాడలేకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులపై అనుమానం చూపే ప్రభుత్వం, వ్యవస్థలోని అవినీతిపరులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఏటా నీట్ చుట్టూ పేపర్ లీకులు, మార్కుల గందరగోళం, గ్రేస్ మార్కుల వివాదాలు వస్తున్నా కేంద్రం బాధ్యత తీసుకోవడం లేదని, తప్పు చేసిన అధికారులను కాపాడే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గతంలో ఎంసెట్ వంటి పరీక్షలు ఉండేవని, బలవంతంగా తెచ్చిన నీట్ వల్ల కోచింగ్ మాఫియాలే లాభపడుతున్నాయని, గ్రామీణ, పేద విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. పరీక్షల రద్దు, మళ్లీ నిర్వహణతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి, కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారంగా మార్చిన బీజేపీ విధానాల ఫలితమే ఈ పరిస్థితి అని విమర్శించారు. నీట్-యూజీ 2026 స్కాంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర దర్యాప్తు జరపాలని, ఎన్టీఏ వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## సర్పంచ్‌కు బాధ్యతే తప్ప అధికారం లేదు: బుర్రా పోచయ్య ఆవేదన

గ్రామ స్వరాజ్య స్ఫూర్తికి విరుద్ధం.. పాత విధానమే కొనసాగించాలి

ప్రభుత్వం పునరాలోచించకపోతే సర్పంచుల ఆందోళన తప్పదు



**ఆసిఫాబాద్ మే 13 ప్రజా జ్యోతి** ఉప సర్పంచులకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచి పోయాయని రాజంపేట సర్పంచ్ బుర్రా పోచయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో సర్పంచ్, కార్యదర్శి సంతకంతోనే బిల్లులు మంజూరయ్యేవని, దీంతో అత్యవసర పనులు వెంటనే పూర్తయ్యేవని తెలిపారు. ఇప్పుడు ఉప సర్పంచ్ సంతకం కూడా తప్పనిసరి చేయడంతో అభిప్రాయ భేదాలు వచ్చి ఫైళ్లు ముందుకు కదలడం లేదన్నారు. దీంతో మిషన్ భగీరథ మరమ్మతులు, డ్రైనేజీ శుభ్రత, బోర్ల మోటార్ల రిపేర్లు వంటి పనులు నిలిచిపోయాయని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులంతా ఇదే సమస్య ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో తమ పరువు పోతోందని ఆవేదన చెందారు. సర్పంచ్‌ను నామమాత్రంగా మార్చే ఈ విధానం సరికాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి సర్పంచులకు పూర్తి ఆర్థిక అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సర్పంచులంతా కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఇటిక్యాలలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

బోరింగ్ ప్రారంభోత్సవం

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు





**ఆసిఫాబాద్, మే 13 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో మంగళవారం అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జాడే మౌనిక, జంపాల శిరీష నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంతో పాటు బోరింగ్ ప్రారంభోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ బాదావత్ శివప్రసాద్ నాయక్ హాజరై గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం, గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చునార్కర్ వాసుదేవ్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు జిల్లాలో కఠినంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 13, (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబం ధనలు-2026 లను జిల్లాలో అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కేంద్ర ప ర్యావ రణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ స్థాయి సెన్సిటైజేషన్ వెబినార్ లో ఆయన కలెక్టరేట్ లోని ఎన్ఐసి విసి హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెబినార్ అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయి లో పర్యవేక్షణ, నివేదికల స మర్పణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. (ఎస్ డబ్లు ఐ, 2026) సుప్రీంకోర్టు మే 5, 20 26 న జారీ చేసిన తాజా ఉత్తర్వులను జిల్లాలో అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పట్టణ స్థా నిక సంస్థలు ఈ కొత్త నిబంధ నలను తూచా తప్పకుండా పాటించాలని, ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో వ్యర్థాల నిర్వహణ కోసం అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఇంటి వద్దే తడి, పొడి, శానిటరీ, ప్రమాద కర వ్యర్థాలను 100 శాతం వే రు చేసేలా చూడాలని, ప్రతి రో జూ ఇంటింటి నుండి వేరు చేసిన చెత్తను సేకరించే ప్రక్రియను పటిష్టం చేయాలని ఆదే శించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయడం లేదా కాల్చడం వంటి చర్యలను పూర్తిగా నిషేధించాలని, బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం వారి ప్రాంగణాల్లోనే వ్యర్థాల ప్రాసెసింగ్ జరి గేలా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, పాత చెత్త నిల్వలను శాస్త్రీయంగా తొలగిం చడానికి సమయంతో ప్రబ్మ కూడిన కార్యాచరణ ప్రణా ళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మండల, గ్రామ స్థాయిలో వ్యర్థాల నిర్వహణ మౌలిక సదుపాయాల ను బలో పేతం చేయాలని, ప్రజల్లో ప్రవర్తనా మార్పు కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షే త్రస్థాయి అధికారులు క్రమం తప్పకుండా ఫోటోలతో కూడిన అమలు నివేదికలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. నిబంధన లను అతిక్రమించిన వారిపై ఎస్.డబ్ల్యూ. ఎం రూల్స్ 202 6 ప్రకారం జరిమానాలు, చట్ట పరమైన చర్యలు తీసుకోవ డం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వెబినార్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డివో రవీందర్ రాథోడ్, డిఎల్పిఓ ఫణిందర్, మున్సిపల్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 13 ప్రజా జ్యోతి** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం మొక్కజొన్న పంట ఉత్పత్తులను నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించి అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు మాయిశ్చర్, పాడీ క్లీనర్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఐకెపి, పి ఏ సి ల ద్వారా కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు జరుగుతుందని, ఆసిఫాబాద్ డివిజన్‌లో ఐకెపి ద్వారా 6 కేంద్రాలు, కాగజ్ నగర్ డివిజన్ లో 15 ఐకెపి కేంద్రాలు, 19 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 149 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ప్రతి కేంద్రానికి మండల వ్యవసాయ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం దెబ్బతినకుండా కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామంలో సందీప్ అనే కౌలు రైతు ఇంటి వద్దకే వచ్చి కొనుగోలు చేయాలని అధికారులను కోరగా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కొరకు అన్ని రకాల సౌకర్యాలు, వసతులు కల్పించడం జరిగిందని, రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాల వద్దకు చేరుకొని విక్రయించాలని సూచించారు. రైతులు ఎలాంటి సందేహం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ కౌటాల, జైనూర్ లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరి గిందని తెలిపారు. మొక్కజొన్న పంట ఉత్పత్తిని గోనె సంచులలో తీసుకువచ్చినట్లయితే సంబంధిత చెల్లింపులు చేయడం జరుగు తుందని అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు

# సింగరేణి వైద్య సేవల్లో 'రిఫరల్' దందా

## ఏరియా ఆసుపత్రి కార్మికులపై వేధింపులు ఆపకపోతే ఉద్యమం

### ఆసుపత్రుల్లో దొరల పాలన సాగుతోంది

### హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ హెచ్చరిక

**రామకృష్ణాపూర్, మే 13(ప్రజా జ్యోతి):** సింగరేణి ఆసుపత్రుల్లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని,రోగుల కష్టాలను గాలికొదిలేసి కేవలం నచ్చిన ఆసుపత్రులకు కమిషన్ల కోసం రిఫరల్ పేరుతో ప్రైవేట్ కు కొమ్ముకాస్తున్నారని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ సింగరేణి ఆసుపత్రిలో మాట్లాడుతూ ఆసుపత్రుల నిర్వహణ, అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో గోదావరిఖని, బెల్లంపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో నిర్మించిన పెద్ద దవాఖానలు నేడు నిరాదరణకు గురవుతున్నాయని రియాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రులను సక్రమంగా నిర్వహించకుండా, కావాలనే 'రిఫరల్' పేరుతో కార్మికులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకుంటోందని, ప్రైవేట్ యాజమాన్యాల నుంచి అధికారులు కమిషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు.హైదరాబాద్‌లో సింగరేణి ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు వచ్చినా, పనులు ప్రారంభించకుండా కాలయాపన చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఒక అధికారి తీరు 'దొర'ను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. సూపరింటెండెంట్ వ్యవహారశైలి వల్ల సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఓపీ పక్కన ఉన్న గేట్లను మూసివేయడంతో రోగులు ఆసుపత్రి చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని, ఇది అనారోగ్యంతో ఉన్నవారికి శాపంగా మారిందని అన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు పేరుతో సిబ్బంది,




రోగుల వ్యక్తిగత స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. తనకు నచ్చిన వారికి ఒక రకంగా, నచ్చని వారికి మరో రకంగా నిబంధనలు వర్తింపజేస్తూ సిబ్బందిని మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఆసుపత్రికి వచ్చే కార్మికులు భయం భయంగా కాకుండా, చికిత్స పొంది చిరునవ్వుతో వెళ్లేలా వాతావరణం ఉండాలని ఆయన సూచించారు. వైద్యుల ప్రవర్తన మర్యాదపూర్వకంగా ఉండాలని, కార్మికులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్న అసంబద్ధమైన ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై మందమర్రి జీఎంకు విన్నవించామని, యాజమాన్యం, సూపరింటెండెంట్ తమ వైఖరి మార్చుకోకపోతే హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమం తప్పదని రియాజ్ అహ్మద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఎస్ఆర్పి వైస్ ప్రెసిడెంట్ సారయ్య మందమర్రి వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి రామకృష్ణాపూర్ ఆస్పత్రి కార్మికులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్

**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):**రాబోయే బక్రీద్ పండుగను రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించే దుకు తెలంగాణ పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.పండుగ సందర్భంగా ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈద్గాల వద్ద పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర సేవల కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.అనుమానా స్పద సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజల్లో




అవగాహన కల్పించాలని సూచించారు. మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తు సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణం నెలకొల్పాలని తెలిపారు.సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. అన్ని చెక్‌పోస్టుల్లో 24 గంటల పాటు సిబ్బంది విధులు నిర్వహించాలని, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు.పశువుల సంతల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని డీజీపీ సూచించారు. ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ కిషోర్ కుమార్ ఝా, డీసీపీ ఎ. భాస్కర్, మంచిర్యాల డీసీపీ రాంరెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, ఏసీపీ ప్రకాష్, రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్‌లో శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే తనయుడు

**నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన కోవ సాయినాథ్**





**కెరమెరి మే 13 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామం లో మంగళవారం పలు శుభకార్యాలు ఘనంగా జరిగాయి. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తనయుడు కోవ సాయినాథ్ ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. గ్రామానికి చెందిన మాడిశెట్టి వెంకటి మేనకోడలు రోజా-హరీష్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుర్లే లక్ష్మి భీమయ్య కూతురు లావణ్య-బాబ్జిల ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో రెబ్బెన మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దొనమండ గ్రామంలో రెండు బోర్‌వెల్‌లు ఏర్పాటు

**ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**





**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం దొనమండ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు బోర్‌వెల్‌లను ఏర్పాటు చేసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి బుధవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్‌గా బీజేపీ అభ్యర్థి బేతు రమాదేవి ఎన్నికైన తర్వాత గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య తాగునీటి కొరత అని గుర్తించి ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రజలు నమ్మి ఓటు వేస్తే వారి సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతి నిధుల బాధ్యత అని అన్నారు. దొనమండ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. తలాపున గోదావరి ప్రవహిస్తున్న మంచిర్యాల ప్రాంతంలోనే తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు కనీస అవసరమైన మంచినీరు అందించడం రాజకీయాలకంటే మించిన మానవతా బాధ్యత అని ఆయన అన్నారు.గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, దొనమండ గ్రామ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని రఘునాథ్ వెరబెల్లి హామీ ఇచ్చారు.

## గౌడుల ఆత్మగౌరవం కాపాడాలి

**5000 కోట్లతో కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి: అంజనేయులు గౌడ్**



**ఆసిఫాబాద్ మే 13 ప్రజా జ్యోతి** గౌడ కులవృత్తి రక్షణకు ప్రభుత్వం వెంటనే ?5000 కోట్లు కేటాయించాలని 'మోకు దెబ్బ' రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి అంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. రెబ్బెనలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.తాటి, ఈత వృత్తిపై ఆధారపడిన గీత కార్మికులు సంక్షోభంలో ఉన్నారని, ప్రతి గ్రామంలో గౌడ సొసైటీలకు 5 ఎకరాల భూమి ఇచ్చి ప్రభుత్వమే వనాలను అభివృద్ధి చేయాలన్నారు. ఏజెన్సీలో నిలిపేసిన లైసెన్సుల పునరుద్ధరణ, కొత్త టిఫ్టి టి సిటి లైసెన్సుల మంజూరు, వైన్ షాపుల్లో 50% రిజర్వేషన్, ప్రమాద బీమా కింద ?10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రతి మండలంలో నీరా ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. గౌడుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

## దివ్యాంగులకు ఉపకరణాలు అందించడం అభినందనీయం

**అలింకో సంస్థ సేవలు ఆదర్శం: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ మే 13 ప్రజా జ్యోతి** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాలు అందించడంలో అలింకో సంస్థ ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రకటి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఈవో లలితలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు నెలల క్రితం జనకాపూర్ భవిత కేంద్రం సందర్శనలో తల్లిదండ్రులు ఉపకరణాల అవసరాన్ని తెలపడంతో అలింకో సంస్థను సంప్రదించామని చెప్పారు. దాదాపు ?22 లక్షల వ్యయంతో 184 మంది దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు.దివ్యాంగ పిల్లలపై జాలి చూపకుండా సమాజంలో సమానంగా జీవించేందుకు మనోధైర్యం కల్పించాలని, వారు అనేక రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. పంపిణీ చేసిన ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సమస్యలు వస్తే అలింకో సంస్థను సంప్రదించాలని సూచించారు. శారీరక, మానసిక దివ్యాంగత్వం, వినికిడి లోపం, అంధత్వంతో బాధపడుతున్న పిల్లలకు వీల్ చైర్లు, చంక కర్రలు, ట్రై సైకిల్లు, వినికిడి పరికరాలు, బ్రెయిలీ ప్లేట్లు, ఎమ్మార్ కిట్లు, కృత్రిమ అవయవాల వంటి ఉపకరణాలు అందించినట్లు తెలిపారు. అనంతరం పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తాం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**




**మంచిర్యాల ప్రతినిధి మే 13, ప్రజా జ్యోతి:** ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో టామ్ కామ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, టామ్ కామ్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సరైన విద్య, నైపుణ్యత కలిగిన వారికి విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరైన అర్హత కలిగిన వారికి ఆయా దేశాల భాష నేర్పించి ఉపాధి కల్పించడంలో టామ్ కామ్ సంస్థ మంచి పని చేస్తుందని తెలిపారు. జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో పాటు గ్రీస్, యూరోప్ వంటి దేశాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యత, అనుభవం కలిగిన వారి కొరకు ఆయా దేశాలు సంప్రదిస్తున్నాయని తెలిపారు. అర్హత, నైపుణ్యత గల వారికి ఆయా దేశాలలో వారానికి 35 గంటల పని ఉంటుందని, దాదాపు 2 లక్షల రూపాయల వరకు వేతనం వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో యువతకు ఉపాధి కల్పించడంలో మందమర్రి ప్రాంతంలో శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, జూన్ 10వ తేదీ నుండి ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అనేక రంగాలలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మందమర్రి నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తరువాత బ్యాచ్ కు ఆదర్శంగా మారాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, చిత్తశుద్ధితో పనిచేసి డబ్బులు సంపాదించుకోవాలని, మనతో పాటు మరింత మందికి అభివృద్ధి చెందే అవకాశం కల్పించి చేయూత అందించాలని తెలిపారు. మనం కష్టపడి సంపాదించి ఖర్చు పెడితే గౌరవం ఉంటుందని, మన కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ, సింగరేణి సంస్థల ద్వారా అనేక మంది శిక్షణ పొంది, అప్రెంటిస్ పూర్తి చేసి అనుభవం పొందుతున్నారని, ఏకాగ్రతతో విదేశీ భాషను నేర్చుకొని విదేశాలలో పనిచేసే అవకాశం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో ఉన్న అవసరాలకు అనుగుణంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, యువత తమ వివరాలను నమోదు చేసుకొని శిక్షణ పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో పనిచేస్తున్న మన దేశ పౌరులతో మాట్లాడినప్పుడు తాను చేసే పనికి, వచ్చే జీతానికి సంతోషంగా ఉందని, తమ కుటుంబాన్ని సంతోషంగా చూసుకుంటున్నామని తెలిపినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆలోచనతో ముందుకు వెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగ భద్రతతో కూడిన ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఆయా దేశాలలో సాంఘిక భద్రత, కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు సంతృప్తికరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. వారానికి 35 గంటల పని ఉంటుందని, నిబంధనల ప్రకారం నైపుణ్యత, అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయా దేశాలకు సంబంధించి అర్హత గల అభ్యర్థులు ఆ దేశాల భాష నేర్చుకోవాలని, సాంకేతిక నైపుణ్యత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందేందుకు వేరే ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానిక యువతకు మందమర్రి మండలంలో అందుబాటులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# బస్సుల మధ్య ఇరుక్కొని బాలుడు మృతి

**ఆసిఫాబాద్ బస్టాండ్‌లో విషాద ఘటన..**

**కుటుంబ సభ్యుల రోదన**



**ఆసిఫాబాద్ మే 13 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రెండు బస్సుల మధ్య ఇరుక్కొని ఏడాదిన్నర బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు తన మనవడు తరుణ్ (1.5)తో కలిసి కాగజ్‌నగర్ వెళ్లేందుకు బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. అదే సమయంలో పక్కనే ఉన్న ఉట్నూర్ డిపోకు చెందిన మరో ఆర్టీసీ బస్సు డ్రైవర్ రివర్స్ తీసుకోవడంతో బాలుడు రెండు బస్సుల మధ్య ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, ప్రయాణికులు బాలుడిని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్నారి మృతితో బస్టాండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. తరుణ్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# సీనియర్ రాజకీయనాయకుడు ,సీనియర్ కార్మిక నేత " తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య" కొత్త కార్మిక సంఘం నేత కెంగర్ల మల్లయ్య తో "స్పెషల్ "ఇంటర్వ్యూ "ప్రజాజ్యోతి" లో

**రాజకీయం వేరు...... కార్మిక ఉద్యమం వేరు**

**"తెలంగాణ బొగ్గు గని సమాఖ్య" తో మరోసారి యాక్టివ్ అయిన కెంగర్ల మల్లయ్య**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):** ఆయన ఒకప్పుడు టిఆర్ఎస్, దీని అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) లో సీనియర్ నాయకుడే కాకుండా ఒక రకంగా ఒక ఫౌండర్ అని కూడా చెప్పాలి. చాలా కాలం తర్వాత తిరిగి కొత్త కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి మరోసారి రాజకీయ రంగంలోనూ, కార్మిక రంగంలోనూ తాను ఉన్నానని ఎక్కడికి వెళ్లలేదని సత్తా చాటడానికి నడుము కట్టారు. ఒకప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, అలాగే మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితకు ఒకరకంగా చాలా సన్నిహితులు కూడా ఆయన ఎవరో కాదు కెంగర్ల మల్లయ్య. టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం అయిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ మాజీ అధ్యక్షులు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా " తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య" అనే కొత్త కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాజకీయం వేరు కార్మిక సంఘం వేరు అని అంటున్న ఆయనతో "ప్రజా జ్యోతి" స్పెషల్ ఇంటర్వ్యూ.

**ప్రజా జ్యోతి :** చాలా కాలం తర్వాత మీరు రాజకీయంగా, కార్మిక క్షేత్రంలో క్రియాశీలకమ్ అవుతున్నారు. నిజమేనా?

**కెంగర్ల మల్లయ్య :** నిజమే. మీడియా ద్వారా ఇతరత్రా మా కార్యాచరణను స్పష్టం చేయడం జరిగింది. ఈనెల 4న కొత్తగా మా సంఘం "తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య" ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇదే రోజున చేసుకోవడానికి ప్రాముఖ్యత ఉన్నది. దేశంలోనే మొట్టమొదటిసారిగా 1774 మే నెల 4 వ తేదీ నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో తవ్వకాలు ప్రారంభమయ్యాయి. బొగ్గు తవ్వకాలు మొదలైన అంటే బొగ్గుగని కార్మికుడు పుట్టినరోజు. అందుకే ఈరోజునె ప్రామాణికంగా తీసుకొని మా తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్యను ఆవిష్కరించాం.

**ప్రజా జ్యోతి: ప్రస్తుతం సింగరేణి పరిస్థితి ఏమిటి?**

**కెంగర్ల మల్లయ్య :** నేడు సింగరేణి పరిస్థితి బాగాలేదు. మరోసారి బీఐ ఎఫ్ ఆర్ లోకి వెళ్లే ప్రమాదం ఏర్పడింది. సింగరేణి రావాల్సిన 51 వేల కోట్ల బకాయిలు రావడం లేదు. దాంతో సింగరేణి జీతాలు చెల్లించలేని పరిస్థితికి వచ్చింది. బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకనాడు సింగరేణిలో వేలకోట్ల రూపాయలు బ్యాంకులలో డిపాజిట్ రూపంలో నిలువ ఉండేవి. దీనికి కారణం సింగరేణిలో జరుగు తున్న లోపాలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఈ కంపెనీని మూతపడేయడమొ,ప్రైవేటు కరణ చేయడమో చేస్తే కార్మికుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబడే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది. సింగరేణి ఉత్తర తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు జీవనాడి లాంటిది. దీన్ని నమ్ముకొని 40 వేల మంది కార్మికులు, 2 వేల మంది అధికారులు ప్రత్యక్షంగా, అదేవిధంగా పరోక్షంగా 17 వేలమంది అసంఘటిత కార్మికులు, ఈ ప్రాంతంలో వివిధ రకాల వ్యాపారంతో ఉపాధి చేసుకుని లక్షలాదిమంది ప్రజలు సింగరేణి నమ్ముకుని వారి కుటుంబాలతో జీవిస్తున్నారు. వీరందరికీ సింగరేణి చుట్టూ పెనమేసుకుని పోయిన బంధం. ఈ సింగరేణిని ఏ ఆదానికో లేదా అంబానికో కట్టబెడితే తెలంగాణ పరిస్థితి ఏమిటి. కార్మికుల భవిష్యత్తు ఏమిటి. రాబోయే యువ కార్మికుల భవిష్యత్తు ఏమిటి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి కాపాడుకోవాలని ప్రధాన ఏజెండాగా కొత్త సంఘాన్ని తాము తీర్మానం చేసుకున్నాం. ఏ విధంగా సింగరేణి కార్మికుల హక్కులను కాపాడుకోవడం, రోజురోజు సింగరేణిలో చేసే తప్పులను కార్మికులపై నేటి కార్మికులను బలి పశువులను చేసే విధానాలను యాజమాన్యం అవలంబిస్తున్నది. ఉదాహరణకు 150 మస్టర్లు చేయాలని సర్కులర్ ఇచ్చింది యాజమాన్యం. 50 మస్టర్లు మూడు నెలల్లో ఉండాలని కూడా నిబంధనలను రూపొందించింది. వీటి అర్థం ఏమిటంటే 200 మస్టర్లు చేయాలని అంతర్లీనంగా చేసిన అంశం. ఈ విధంగా కార్మికుల సంఖ్యను కుదించడమే ధ్యేయంగా సింగరేణి ముందుకెళుతున్నది. ఇలాంటి అనేక అంశాలపై సమీకృతంగా సంఘటితంగా కార్మికుల పక్షాన నికార్సుగా నిలబడి పోరాటం చేయడానికి మా సంఘాన్ని ఏర్పాటు చేశాం.

**ప్రజా జ్యోతి :** సింగరేణి లో ఉన్న గుర్తింపు కార్మిక సంఘం, ప్రాతినిధ్య సంఘాల మీద మీ అభిప్రాయం ఏమిటి? వైఫల్యం ఉందంటారా?

**కెంగర్ల మల్లయ్య:** ప్రభుత్వ సంఘం( ఐ ఎన్ టి యు సి ) మొన్న ప్రభుత్వంతో చర్చలు జరిపింది. యాజమాన్య సంఘం ( ఏఐటీయూసీ ) నిన్న యాజమాన్యంతో చర్చలు జరిపింది. ఈ రెండు సంఘాలు కలిసి కొండను తవ్వాయి కానీ ఎలుకను మాత్రం పట్టలేదు. ఏ సమస్య పరిష్కారం కాలేదు. చూస్తాం, చేస్తాం, పరిష్కరిస్తాం అనే మాటలు తప్ప మరి ఏమి చేయలేదు ఈ సంఘాలు. ఈ రెండు సంఘాలు వైఫల్యం చెందాయి. గడిచిన రెండు సంవత్సరాల కాలమే ప్రత్యక్ష సాక్ష్యం. గతంలో పోరాడి సాధించుకున్న అనేక హక్కులు కూడా యాజమాన్యం కాలరాస్తుంటే నిమ్మకు నీరు ఎత్తుతున్నట్లు చూస్తున్నాయి. పరిష్కారానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికలతో పోరాటాలు చేసిన సందర్భాలు లేవు. వాటి వైఫల్యాలే కార్మికుల నేటి దుస్థితికి కారణం. గతంలో పెనం మీద ఉంటే నేడు జారిపోయినట్టు అయింది.

**ప్రజా జ్యోతి :** ఈనెల 15 తర్వాత సింగరేణిలో సమ్మె నోటీస్తామని సంఘాలు చెబుతున్నాయి. సమ్మె జరుగుతే మద్దతు ఇస్తారా?

**కెంగర్ల మల్లయ్య:** నిజమైన పోరాటాలకు మా సంఘం తప్పకుండా పూర్తి మద్దతిస్తాము, స్వాగతిస్తాము. కలిసి పోరాటాము చేయడానికి కూడా సిద్ధమే. అయితే ఆ సంఘాలు వాటి చిత్తశుద్ధిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నది. 15 తారీఖు తర్వాత ఇచ్చే సమ్మె పిలుపు కట్టుబడి ఉంటారా అనేది ఒక ప్రశ్నార్థకం. కట్టుబడి ఉంటే భవిష్యత్తులో తప్పకుండా మద్దతిస్తాం.

**ప్రజా జ్యోతి :** మీరు మొదటి నుంచి టిఆర్ఎస్ రాజకీయ పార్టీలో, అదేవిధంగా టీబీజీకేఎస్ ఫౌండర్ గా ఉన్నారు. మాజీ ఎంపీ కవితకు సాన్నిహిత్యంగా ఉన్నారు. ప్రస్తుతము ఆమె ప్రటించిన రాజకీయ పార్టీపై మీ అభిప్రాయం ఏంటి?

**కెంగర్ల మల్లయ్య :** ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరైనా కార్మిక సంఘాన్ని నడుపుకోవచ్చు. కవిత పెట్టిన పార్టీ సందర్భంగా తాము స్పష్టం చేయడం జరిగింది. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉండము. తమ యూనియన్ లో ఉన్న వారు ఏ రాజకీయ పార్టీలోనినా ఉండవచ్చు, కానీ యూనియన్ మాత్రం ఇండిపెండెంట్ గా పనిచేస్తుంది. ఇప్పటికీ బీఆర్ఎస్ లో తనకు సభ్యత్వం ఉన్నది. దాంట్లోనే కొనసాగుతున్నాను. అయితే రాజకీయ పార్టీ వేరు, ట్రేడ్ యూనియన్ వేరు. తమ " తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య "సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గానే కొనసాగుతుంది. కార్మికుల సమస్యలపై పోరాడుతుంది. సింగరేణి సంస్థ సంరక్షణకు ముందు నిలబడుతుందని స్పష్టం చేశారు.

## 39వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ప్రజాప్రతినిధుల తో ప్రారంభోత్సవ కార్యక్రమం**



**మంచిర్యాల, 13,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని 39వ డివిజన్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంజూరైన 16 ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా బారే లావణ్య--రాజు దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గడిపెల్లి శ్రీను, బైరి ప్రశాంత్, కొండి ప్రశాంత్, దుస్స తిరుపతి, బైరి శేఖర్, కందికట్ల రమేష్, మహిళా అధ్యక్షురాలు వైద్య సరిత, పల్లె తిరుమల, ఎడ్ల మధున, భాగ్యలక్ష్మి, రోజారాణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## బీడీ ఆకు సేకరణ దారులు ఆకులు కోస్తున్న సమయంలో గుంపులుగా వెళ్లాలి

**ముఖ్యంగా పులి సంచరించే ప్రాంతాలైన ఇటిక్యాల పహాడ్, మాలిని,చీలపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ఖాల్ల దారులకు,బీడీ ఆకు సేకరణదారులకు సూచించిన ఎఫ్డివో అప్పయ్య:**



**మే 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) పరిధి లోని బీడీ ఆకు ఖల్లలను ఎఫ్డిఓ అప్పయ్య పరిశీలించారు. అనంతరం ఎఫ్డిఓఅప్పయ్య ఆకు సేకరణ దారులకు ఖల్లా ఇన్చార్జిలకు పలు సూచ నలు చేస్తూ సలహాలు ఇచ్చారు. అనంతరం ఎఫ్. డి.ఓ,అప్పయ్య మాట్లాడు తూ..బీడీ ఆకు సేకరించే టప్పుడు, సేకరణదారులు వన్యప్రాణుల నుండి రక్షణ కోసం గుంపులుగా వెళ్ళాలని అన్నారు. చప్పుడు చేస్తూ లేదా మాట్లాడుకుంటూ ఆకులు కోయాలని ఎఫ్డివో అప్పయ్య సూచించారు. ముఖ్యంగా పులి సంచరించే ప్రాంతాలైన ఇటుకలపహాడ్, చీలపల్లి, మాలిని పరిసర ప్రాంతాల వారు మరింత అప్రమత్తం. గా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్లు అతారు ద్దీన్,మోహన్ రావు,బీట్ ఆఫీసర్లు లక్ష్మీ,షాహిద్ రవీనా పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు

భగీరథ్ పై వచ్చిన ఆరోపణలపై నిజ నిర్ధారణ కమిటీ వేసి నిజాలు రాబట్టాలి

వాస్తవమా? కాదా? వాస్తవమైతే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలి:

“యాత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతః”:

టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ:



**మే 13 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారు డు భగీరత్ పై వచ్చినఆరో పణాలపై నిజనిర్ధారణ కమిటీ వేసి నిజాలు రాబ ట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్య నారాయణ మాట్లాడు తూ... భగీరథ పై వచ్చిన ఆరోపణలు వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. వాస్తవం అయితే తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భగీరత్ పై చట్టారీత్యా చర్యలు చేపట్టాలని సూచించారు. నారీ శక్తి అనే నినాదాలు చేసే బిజెపి ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని టిఆర్ఎస్(డి) పార్టీ అధ్యక్షులు నరాల సత్య నారాయణ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై పోక్సో చట్ట ప్రకారం కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మైనర్ల విషయంలో చట్ట పరంగా ఇబ్బందులు తప్పవని, చట్టానికి ఎవరు, చుట్టం కాదని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని తేల్చి చెప్పారు.బాలిక కుటుంబ సభ్యులను బండిసంజయ్ కుమారుడు బెదిరిస్తున్న ట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వము దృష్టి పెట్టాలని సూచించారు స్వతంత్ర భారతావనిలో మైనర్ బాలికలపై, మహిళ లపై అత్యాచారాలు జరుగుతుండడం చాలా సర్వసాధారణమైపో యిందని నరాల సత్యనారాయ ణ. వాపోయారు. బండి సంజయ్ కుమారుడు విషయంలో నిజ నిజాలు తేల్చి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరంఎంతైనా ఉందని టీఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమపేరుతో మోసం చేసిన ఎస్సై

పోలీస్ స్టేషన్ లో కేసు...

ఎస్సైని సస్పెండ్ చేసిన అధికారులు

**హైదరాబాద్ :** ప్రేమ పేరుతో మహిళా కానిస్టుబుల్ ను వంచించిన ఎస్సైని అధికారులు సస్పెండ్ చేసారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న 2018 బ్యాచ్ కి చెందిన ఎస్సీ సురేష్ కుమార్ కు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తున్న లేడీ కానిస్టేబుల్ తో పరిచయం ఏర్పడింది.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి

## : కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, మే 13 ప్రజా జ్యోతి** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విద్యాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, కౌన్సిలర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదరించడం ద్వారా ప్రవేశాలు పెరగడంతో పాటు డ్రాపౌట్లు తగ్గుతాయని తెలిపారు. పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తే తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు ప్రతినెల పాఠశాలలను సందర్శించడం బడి వయసు పిల్లలందరూ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవడం, పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో పాల్గొనడం, పరిశు



భ్రతను పర్యవేక్షించడం వంటి అంశాల్లో చొరవ చూపాలని సూచించారు. అలాగే చిన్న చిన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం, బాలికల విద్యకు ప్రోత్సాహం అందించడం, దివ్యాంగ విద్యార్థులకు సహకారం కల్పించడం, క్రీడలు మరియు విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలని కోరారు.ఉపాధ్యాయుల సమయపాలన, నాణ్యమైన బోధనపై పర్యవేక్షణ చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఈవో లలిత, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్, పీఏసీఎస్ అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, విద్యాశాఖ అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాలు అందించడంలో

## ఆలింకో సంస్థ ముందుకు రావడం అభినందనీయం

## కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత:

**మే 13, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఉప కరణాల పంపిణీ కార్యక్ర మానికి జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్,డీఈవో లలిత లతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ, రెండు నెలల క్రితం జనకాపూర్ భవిత కేంద్రం సందర్శనలో తల్లిదండ్రులు ఉపకరణాల అవసరాన్ని తెలపడం తో అలింకో సంస్థను సంప్రదించామని అన్నారు దాదాపు రూ” 22 లక్షల వ్యయంతో 184 మంది దివ్యాంగ పిల్లలకు ఉపకర ణాలు అందించేందుకు సంస్థ ప్రతినిధులు ముందుకు వచ్చారని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాలు అందించడంలో ఆలింకో సంస్థ ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హరిత తెలిపారు. దివ్యాంగ పిల్లలపై జాలి చూపి సమాజంలో సమానంగా జీవించేందు కు మనోధైర్యం కల్పించా లని అన్నారు.వారు అనేక రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పంపిణీ చేసిన ఉపకరణాలను సద్వి నియోగం చేసుకోవాలని, ఏవైనా సమస్యలు వస్తే అలింకో సంస్థను సంప్ర దించాలని సూచించారు. శారీరక,మానసిక దివ్యాంగత్వం, వినికిడి లోపం, అంధత్వంతో బాధపడుతున్న పిల్లలకు వీల్ చైర్లు,చంక కర్రలు,ట్రై సైకిల్లు,వినికిడి పరికరాలు, బ్రెయిలీ ప్లేట్లు, ఎమ్మార్ కిట్లు,కృత్రిమ అవయవాల వంటి ఉపకరణాలు అందించినట్లు తెలిపారు.






అనంతరం పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు సమస్యకు ఫోన్‌లోనే పరిష్కారం చూపిన కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ మే 13 ప్రజా జ్యోతి** జిల్లాలో రైతులు నిబంధనల ప్రకా రం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగో లు కేంద్రాలకు తీసుకువస్తే తప్పని సరిగా కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కె. హరిత స్పష్టం చేశారు.రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామానికి చెందిన కౌలుదారు సందీప్ తన పొలం వద్దనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ చేసిన అభ్యర్థనపై కలెక్టర్ స్పందించారు. బుధవారం టెలిఫోన్ ద్వారా సందీప్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.ధాన్యాన్ని తేమ శాతం, మట్టి గడ్డలు వంటి నిబంధనలకు అనుగుణంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే కొనుగోలు చేస్తామని కలెక్టర్ వివరించారు. దీంతో రైతు సందీప్ అంగీకరించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తానని తెలిపారు.రైతుల సౌకర్యార్థం జిల్లాలో 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. గోనె సంచులు అందుబాటులో ఉంచి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## నీట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం

**బీజేపీ ప్రభుత్వంపై ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్ అలీ ఫైర్**



**ఆసిఫాబాద్, మే 12 ప్రజా జ్యోతి** నీట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాట మాడు తోందని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఎండి ఆసిఫ్ అలీ తీవ్రంగా మండిపడ్డారు.గత 10 ఏళ్లలో ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడం ఇది 89వ సారి అని, అయినా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సిగ్గు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడు తోందని ఆరోపించారు. పరీక్షలు నిర్వహించలేని ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.'వన్ నేషన్ – వన్ ఎలక్షన్' అంటూ దేశాన్ని మభ్యపెడుతున్న బీజేపీకి 'వన్ నేషన్ – వన్ ఎగ్జామ్' కూడా సక్రమంగా నిర్వహించే సామర్థ్యం లేదని విమర్శించారు. విద్యార్థుల కన్నీళ్లు, తల్లిదండ్రుల కష్టాలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ స్కామ్ వెనుక ఉన్న వారిని కాపాడితే దేశ యువత క్షమించదని, డబ్బున్న వాళ్లకే సీట్లు, పేద విద్యార్థులకు అన్యాయం చేయడమే బీజేపీ విద్యా విధానమని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికైనా స్పందించాలని, లేదంటే విద్యార్థుల ఆగ్రహం దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు.

## ఈనెల 16వ తేదీ శనివారం రోజున హైదరాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం, బషీర్ బాగ్ లో

**తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర స్థాయి సదస్సు**

**రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమకారులందరూ ఆహ్వానితులే:**

**ఉద్యమ సమయంలో నమోదైన కేసుల పూర్తి వివరాలతో పాటు ఆధార్ కార్డు,ఫోటోతో వచ్చి సదస్సును విజయవంతం చేయాలి:**

**తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ:**



తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనా రాయణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. చరవాణి పై నరాల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 16వ తేదీ శనివారం రోజున హైదరాబాద్ లోని సురవరం ప్రతాప రెడ్డి ఆడిటోరియం బషీర్ బాగ్ తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలోఉద్యమ కారుల వేదిక రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు ఈ తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర స్థాయి సదస్సుకు రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమ కారులు అందరు ఆహ్వానితులేనని అన్నారు. ఉద్యమ కారు లందరూ అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారులు వచ్చేటప్పుడు ఉద్యమ సమయంలో తమపై నమోదైన కేసుల పూర్తి వివరాలుతోపాటు ఆధార్ కార్డు ఫోటో తమ వెంట తీసుకురావాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ తెలిపారు. తెలంగాణ ఉద్య మకారుల వేదిక రాష్ట్ర స్థాయి సదస్సులో ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకై తెలంగాణ ఉద్యమకారుల వేదిక సువర్ణ అక్షరాలతో తెలంగాణ చరిత్రలో లిఖించే విధంగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులో ముఖ్యంగా ఉద్యమ కారుల సమస్యలను చర్చించి,తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్ ను ఎట్టి పరిస్థితులలో నెరవేర్చే దిశగా పకడ్బందీ ప్రణాళికతో ప్రభుత్వము దిగి వచ్చే విధంగా ఒక రూపకల్పన చేయడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు.

## పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

**హైదరాబాద్** : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు.పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు.ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బీఎన్ ఎస్ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఐ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఐ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు.

## హైదరాబాద్‌లో ఆగని నేపాలీల ఆరాచకాలు

**హైదరాబాద్** : రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు మరువక ముందే హైదరాబాద్‌లో మరోచోట నేపాల్ గ్యాంగ్ రెచ్చిపోయింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ ఓ ఇంట్లో దంపతుల కాళ్లు, చేతులు కట్టేసి మత్తు మందు ఇచ్చి 75 తులాల బంగారం, 20 కిలోల వెండి ఎత్తుకెళ్లింది. మొత్తం 8 మంది నేపాల్ గ్యాంగ్ ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జవహర్‌నగర్ పోలీసులు ఆ ఇంట్లో హార్డ్ డిస్కులు, సీసీ కెమెరా ఫుటేజీని సేకరించారు.మల్కాజిగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), ఆయన భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) వద్ద కొంతకాలంగా ఓ నేపాలీ జంట నమ్మకంగా పనిచేస్తోంది. సోమవారం రాత్రి తమ బంధువుల బర్త్ డే వేడుకలు చేసుకుంటామని అడిగితే అందుకు వారు ఒప్పుకున్నారు. కొందరిని ఇంటికి పిలిపించారు. ఆ తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులు ఆ సిబ్బందితో బర్త్ డే కేక్ కట్ చేపించారు. తరువాత భోజనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేసి, వారిని బెదిరించి కాళ్లు, చేతులు కట్టేశారు. తమను ప్రాణాలతో వదిలేయమని దంపతులు వేడుకోవడంతో, ఇంట్లోని నగలు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు.దోపిడీ అనంతరం నిందితులు దంపతులకు మత్తుమందు కలిపిన పదార్థాలను తినిపించి, గదిలో బంధించి బయట తాళాలు వేసి పరారయ్యారు. మత్తు ప్రభావం వల్ల మంగళవారం మధ్యాహ్నం వరకు వారు స్పృహలోకి రాలేదుని తెలుస్తోంది. ఆ తరువాత ప్రొఫెసర్ కిటికీలో నుంచి కేకలు వేయడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు ఎనిమిది మంది ఈ దోపిడీలో పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం అందగా, మల్కాజిగిరి సీపీ సుమతి ఘటనాస్థలిని సందర్శించి దర్యాప్తును వేగవంతం చేశారు. నేపాలీ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.హైదరాబాద్‌లో నేపాల్ గ్యాంగ్ లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పనిచేస్తున్న వారిపై ఇంటి యజమానులు నిఘా ఉంచాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీపీ నగర వాసులకు సూచించారు. పని మనుషుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏమైనా అనుమానం ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. అనుమానిత వ్యక్తులను ఇళ్లోకి రానివ్వకూడదని, బంగారం, నగదు లాంటివి జాగ్రత్తగా ఉంచుకోవాలని.. వాటి గురించి పనిమనుషులు, సిబ్బందికి అంతగా తెలియకుండా జాగ్రత్తలు సూచించారు. అంతలోనే మల్కాజిగిరి పరిధిలో నేపాలీ గ్యాంగ్ బర్త్ డే వేడుకలు చేసుకుంటామని యజమానులను నమ్మించి మోసం చేశారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర

**కరీంనగర్** : ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర పేర్కొన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు, ఓపీ, ఐపి తదితర రిజిస్టర్లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు, ఖాళీల సంఖ్య, చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య రోజువారి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్, డ్రెస్సింగ్ రూమ్,మహిళా, పురుషుల వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయత చూపాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సేవ అడించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా టీకాలు తీసుకునేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలని అన్నారు. ఆస్పత్రిలో ఉన్న అన్ని సౌకర్యాలు, వసతులను వినియోగించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది వివరాలు ఇవ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి అవసరమైన రక్షణ కవచాలు అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు ఉండాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకటరెడ్డి,మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి ఉన్నారు.